


# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం జనవరి 20 , 2024 10 పేజీలు


## స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ప్రతినిధి, జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఫోటో ఓటరు జాబితా కార్యక్రమం-2024 పై జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫోటో ఓటరు జాబితా కార్యక్రమం అధికారుల సమన్వయంతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు 6, 7, 8 ఫారముల ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు జాబితాలో నమోదు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో నూతన ఓటరు నమోదు కొరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.. మరణించిన, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి




వివరాలను పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి తొలగింపునకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వీసు ఓటర్ల నమోదు తో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించేందుకు సిబ్బంది వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు.

## ఈ నెల 20న జిల్లాలో ఔత్సాహిక సినీ, టీవి,దర్శకులు,రచయిత శిక్షణ శిబిరం

### టీ.వి. దర్శకులు నాగబాల సురేష్ కుమార్

**మంచిర్యాల,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**

సినీ, టివి రంగాలలో ఔత్సాహికులకు ఈ నెల 20వ తేదీన జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఒక్క రోజు ఉచిత శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి టి.వి. దర్శకులు నాగబాల సురేష్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3.30 గం.లకు మంచిర్యాలకు చేరుకొని జిల్లా కలెక్టర్, అధికారులతో సమావేశం అనంతరం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు జరుగనున్న శిక్షణ శిబిరంలో పాల్గొంటారని తెలిపారు.



## స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన పై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఫోటో ఓటరు జాబితా కార్యక్రమం లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫోటో ఓటరు జాబితా కార్యక్రమం-2024లో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా తుది జాబితా రూపొందించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్ డి ఓలు కదం సురేష్, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫోటో ఓటరు జాబితా కార్యక్రమం అధికారుల సమన్వయంతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు 6, 7, 8 ఫారముల ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి






వివరాలు న వో ా దు చే య ం డ ం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు జాబితాలో నమోదు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో నూతన ఓటరు నమోదు కొరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చనిపోయిన, వలస వెళ్లిన వారి వివరాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్వీసు ఓటర్ల నమోదు తో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించేందుకు సిబ్బంది వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.,

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**బోథ్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్,**

ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎం వి ఐ మహేష్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, పురస్కరించుకుని శనివారం బోథ్ మండలకేంద్రంలోని షాది ఖానాలో డ్రైవర్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆర్టీఏ యాప్ ని డ్రైవర్లు తమ ఫోన్లలో కచ్చితంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే భీమా పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని కోరారు. డ్రైవర్ లు వాహనాలు నడిపేటప్పుడు




స సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవలన్నారు.మత్తు పదార్థాలను సేవించకుండ వాహనాలు తోలలన్నారు. తమ వాహనాల్లో, ఇలాంటి మత్తు పదార్థాలను రవాణా చేయకూడదని ఆదేశించారు. ఎస్ఐ రాము మాట్లాడుతు తమ వాహనాల్లో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే 100 అయినా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ కైనా తెలియజేయాలని సూచించారు. ఎ.ఎమ్.వి.ఐ రవీందర్,సిబ్బంది ప్రీతం,బోథ్ కానిస్టేబుల్ కొండ లక్ష్మణ్, రామ్మూర్తి,వామన్,లక్ష్మణ్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలి






## - ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**

నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను వినియోగదారులందరికీ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో నష్టాలు కలుగకుండా, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా దృష్టి సారించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ రాయితీలో భాగంగా ఎస్.సి., ఎస్.టి. వినియోగదారుల కుల ధృవీకరణ పత్రాలను యుద్ధ ప్రాతిపదికన సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 100 శాతం విద్యుత్ బిల్లులను వసూలు చేయాలని, ఇందు కొరకు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ & ఆపరేషన్ డైరెక్టర్ మోహన్రెడ్డి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ఎస్.ఈ. ఆర్. శేషారావు, డి.ఈ.లు, ఎ.డి.ఈ.లు, ఎ.ఈ.లు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి- సింగరేణి రిటైర్ కార్మికుల సంఘం

**మంచిర్యాల టౌన్,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణిలో సుదీర్ఘ కాలం పనిచేసి వివిధ కారణాలతో పదవీ విరమణ పొందిన వేలాది మంది కార్మికులు తమ దీర్ఘకాలిక ముఖ్యమైన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. ఇక తప్పని పరిస్థితిలో ఆందోళన బాట పట్టారు. ఈ నెల 22 సింగరేణి కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ధర్నాకు మంచిర్యాల,హైదరాబాద్,కొత్తగూడెం ,భూపాల పల్లి ప్రాంతాల విశ్రాంత సంఘాలు పిలుపు నిచ్చాయి. అలాగే కోల్ ఇండియా వ్యాప్తంగా కూడా బొగ్గగనుల ప్రధాన కార్యాలయాల ముందు ఇదే రోజు ధర్నా,నిరసన,ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని విశ్రాంత కార్మికులు అధిక సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని సంఘాల నాయకులు కోరారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా సింగరేణి రిటైర్ కార్మికుల సంఘం శుక్రవారం నాడు మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్ట పోచమ్మ దేవాలయం ఆవరణలో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని తమ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్ళబండి రాజన్న, అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య లు మాట్లాడుతూ, విశ్రాంత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సార్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి, వివిధ కార్మిక సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు స్వయంగా, వినతి పత్రాల ద్వారా మొరపెట్టుకున్నా పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తామందరం సింగరేణి అభివృద్ధిలో పాలు పంచుకున్నామని, ఈ వృద్ధాప్యం లో తాము అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నామని అన్నారు. కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా లో పెట్టిన ముఖ్య డిమాండ్లను వివరించారు.

## సుంకిడిలో నూతన పాఠశాలను కట్టించాలని కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన జడ్పిటిసి

**తలమడుగు,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల గత కొన్ని ఏళ్లుగా శిథిలావస్థకు చేరడంతో పోయిన వర్షాకాలం అయితే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి కూడా వీలులేని భవనాలు నెలకొనడంతో అదే గ్రామంలో గల రైతు వేదికలో పాఠాలు చెప్పిన రోజులు ఉన్నాయని విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తూ నూతన భవనాన్ని మంజూరు చేయాలని తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి శుక్రవారం రోజు హైదరాబాదులోని రాష్ట్ర విద్యా కమిషనర్ దేవసేనను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. అదిలాబాదు జిల్లాలో గతంలో తమరు కలెక్టర్ గా ఉన్నప్పుడు ఆ శిథిలావస్థలో ఉన్న పాఠశాలను కూడా సందర్శించారని గుర్తు చేశారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి వెంట బజార్హత్నూర్ జడ్పిటిసి మల్లెపూల నరసయ్య ఉన్నారు.

# రాష్ట్ర విభజన హామీలను కేంద్రం తక్షణమే అమలు చేయాలి

### -ముధోల్ నియోజకవర్గం టీజేఎస్ ఇన్చార్జి సర్దార్ వినోద్ కుమార్

**భైంసా,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు-కేంద్ర ప్రభుత్వ వివక్ష పైన



తెలంగాణ జన సమితి (టీజేఎస్)అధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్‌లోని మోక్ష గుండం విశ్వేష్వరయ్య భవన్‌లో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ భైంసా ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో టీజేఎస్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్ కుమార్ అధ్వర్యంలో గోడ పత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్న విభజన హామీలను అమలుచేయక పోవడం సరికాదని, కృష్ణ జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటాను తక్షణమే తేల్చాలని,బయ్యారం ఉక్కు కర్మాగారం,ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీనీ తక్షణమే ఏర్పాటు చేయాలని,ఉద్యోగుల విభజనను పూర్తి చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలని,పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను,ఆస్తులను విభజించాలని, రాష్ట్రంలో హర్టి కల్చర్ యూనివర్సిటీని వెంటేనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు ఆలిం ఖాన్, తులసిరామ్,విలాస్,విశ్వనాథ్, సతీశ్,లక్ష్మణ్ పవార్, మినజ్,అశోక్, శ్రీనివాస్,పాష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

**భైంసా,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలో ఏర్పాటుచేసిన చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ను రజక సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ ఉత్సవ సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఆదివారం చిట్యాల చాకలి



ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ మహాగాం గ్రామంలో జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రయ్య హాజరవుతున్నారని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గంలోని రజక సంఘం నాయకులు,సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాగాం గ్రామ సర్పంచ్ రాకేష్,మాజి సర్పంచ్ చిన్నాన్న,రజక సంఘం నాయకులు చిన్నన్న,బోజన్న, సాయి,లింగన్న,ఇస్తారి,పెద్ద లింగన్న,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లును నియంత్రించలేని ఎక్సైజ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**ఆదిలాబాద్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

నిషేధిత డైజోఫామ్, అల్ప్రాజలం లాంటి మత్తు పదార్థాలు,కల్లులో కల్పిన సొసైటీ సభ్యులపై క్రిమినల్, అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేస్రం భాస్కర్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీ కల్లును తాగి అమాయక ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారన్నారు.కల్తీ కల్లును అరికట్టలేని ఎక్సైజ్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు,చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు నాయకులు ఉన్నారు.

## ఆర్.ఎం.పి అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ యొక్క 2024వ సంవత్సరపు నూతన క్యాలెండర్ ను శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆవిష్కరించారు.అనంతరం ఆర్ఎంపి అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఆశ మొల్ల మోహన్,డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్,డాక్టర్ అమ్ముల సాగర్,డాక్టర్ అర్గుల విజయ్ కుమార్,సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి.ఎంపీపీ

**బోథ్ జనవరి,19 సూర్య న్యూస్ ,**

గ్రామాల్లో నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఎంపీపీ తుల శ్రీనివాస్,సూచించారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో నర్సరీలను త్వరితగతిన పూర్తి చేయాలని, లేబర్ మొబిలైజేషన్ ప్రతి గ్రామపంచాయతీలో 50 కి తగ్గకుండా చూసుకోవాలన్నారు, అలాగే కెనాల్లో ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీఓ జీవన్ రెడ్డి ,ఏపీఓ జగదే రావ్, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని అర్ధనగ్న నిరాహార దీక్ష



**భైంసా,జనవరి19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర కొత్తూరు శంకర్ అను దళితబంధు లబ్దిదారుడు అర్ధనగ్న నిరాహార దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దళిత బంధు అనే పథకంలో ముధోల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి 1100 మంది లబ్ధిదారులను ఎన్నుకున్నారని అన్నారు.దళితబంధు పథకానికి సంబంధించిన డబ్బులను జిల్లా కలెక్టర్ అకౌంట్లో వేశారని,ఆ డబ్బులను లబ్దిదారుల యొక్క అకౌంట్లో జమ చేయాల్సి ఉండగా ఎలక్షన్ కోడ్ రావడం వల్ల ఆ డబ్బులను ఆపేయడం జరిగిందని,ఇప్పుడు ఎలక్షన్ అయిపోయి దాదాపు 2 నెలలు అయిపోయాయని,గత ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్ లో జమ చేసిన డబ్బులను లబ్దిదారుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని కోరుతూ శుక్రవారం భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర అర్ధనగ్న నిరాహార దీక్షలో కూర్చున్నానని అన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్దిదారులను ఆదుకోవాలని కోరారు.లేని యెడల లబ్దిదారులు అందరూ కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ తానూర్ మండల జడ్పిటిసి, అన్నబహుసాటే జిల్లా అధ్యక్షులు ఉత్తంబాలే రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకేట మహేష్,మోచి సంఘం జిల్లా అధ్యక్షులు గంగ సముద్రపు సాయినాథ్, సౌనా మాజి సర్పంచ్ గణపతి,బోసి గ్రామ వార్డ్ మెంబర్ బాలేరావ్ సాయినాథ్,గాదేకర్ మనోహర్,అన్నబాహు సాటే బోసి గ్రామ అధ్యక్షులు బోయికార్ మారుతి, బిజెపి దళిత మోర్చా భైంసా పట్టణ అధ్యక్షులు గడపాలే దీక్షిత్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నగర్ రాజన్న, కామలే సిద్ధార్థ,జాదవ్ మహేందర్ బీజ్జుర్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:**



దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు.శుక్రవారం మండలంలోని నాగమల్యాల్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నవభారత్ నిర్మాణంలో అమృత



కాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔనత్యంపై ప్రధాని సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు.బీమా ఆరోగ్య కార్యక్రమాలపై సంబంధిత అధికారులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు మోడీ సందేశాన్ని వీడియో రూపంలో ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ రైల్వే బోర్డు మెంబర్ జివి రమణ, బీజేపీ జిల్లా నాయకులు గొర్ల రాజు యాదవ్,పార్టీ మండల కన్వీనర్ సోసయ్య హీరాసింగ్,సర్పంచ్ భీముడు, బీజేపీ నాయకులు తొడసం శంకర్, శేఖర్, ప్రశాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవ్య శోభాయాత్రను జయప్రదం చేద్దాం..ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**



అయోధ్యలో రాంలల్ల ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి ఆదిలాబాద్ ప్రజల తరపున ప్రతినిధిగా గోపాల కృష్ణ మఠం పీఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి, అయోధ్యకు బయలుదేరారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి భయదలుదేరిన ఈ సందర్భంగా యోగానంద సరస్వతి, మాట్లాడుతూ మహాకార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శ్రీ రాముని ఆశీర్వాదం ఏ ఒక్క శాతం దొరికిన అది మనఅందరి మహాభాగ్యం అన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం యావత్ భారతదేశంలో అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారని అన్నారు.మన ఆదిలాబాద్ లో. దీపావళి పల్లెలో వాడవాడన జరుపుకోవాలని సూచించారు. ఆదిలాబాద్ లో శ్రీరామ నవమి న జరిగే ఊరేగింపు లాగే ఈ 22 న భవ్య శోభాయాత్ర ఉంటుందన్నారు అట్టి ఈ కార్యక్రమంలో ప్రతి హిందువు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా సి.ఎం. ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా



కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్‌తో కలిసి పౌర సరఫరాల శాఖ అధికారులు, రైసిమిల్లర్లతో సి.ఎం. ఆర్. ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 వానాకాలం సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సంబంధిత సి.ఎం. ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని తెలిపారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని, రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. పెండింగ్ ఉన్నట్లయితే మళ్ళీ ధాన్యం కేటాయించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలు అధికంగా ఉన్న రైస్మిల్లుల యజమానులు ఇతర మిల్లుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని, అంతర్గత సమస్యలను పరిష్కరించుకొని లక్ష్యాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, కూలీలు, ఇతర కారణాలు లేకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రతి మిల్లుకు కేటాయించిన లక్ష్యాల వారిగా పరిశీలన చేసి సి.ఎం.ఆర్. పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మిల్లుల నుండి సి.ఎం.ఆర్. పంపించే వాహనాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సంబంధిత అధికారులు పరిశీలన చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్యాల సాధనపై పరిశీలన చేసి నివేదిక అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బంది మరింత బాధ్యతతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

**-పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి ఏ.ఎస్.ఐ లకు, హెడ్ కానిస్టేబుల్‌లకు పోస్టింగ్**

**- జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఇటీవల ఎ.ఎస్సైలుగా హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందిన వారికి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పరిధిలో ఇటీవల ఎ.ఎస్.ఐ లుగా పదోన్నతి పొందిన రమేష్ ,అనిల్ కుమార్, చంద్రశేఖర్ ,సాయిబాబా, వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన ముక్తర్ బేగ్,గణేష్ కుమార్, పోచయ్య ,దత్త మహమ్మద్




వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని జిల్లా పరిధిలో కౌన్సిలింగ్ ద్వారా కోరుకున్న చోట్ల పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు నీతి, నిజాయితీతో పనిచేసి జిల్లాకు పోలీసు డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పనిచేసే వద్ద అందరితో కలివిడిగా ఉండి అందరిని సమన్వయం చేసుకుంటూ ఒత్తిడి లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని, తోటి వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతీరోజు వ్యాయామం చేసి ఆరోగ్యపరం ధృడంగా ఉండాలని, ఒత్తిడి తట్టుకోవడానికి ప్రతీరోజు యోగా,ధ్యానం చేసి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర రావు, డిపిఓ ఏవో శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) పెద్దన్న, ఎ. సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన యువతి,యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

**ఆదిలాబాద్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి యువతి,యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆర్ డి ఓ స్రవంతి శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజలు,ఈ నెల 20, 21వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఫారం - 6 ద్వారా జనవరి 01.01.2024 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులందరు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం-7 ద్వారా మృతుల పేర్లతో పాటు రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి పేర్లను తొలగిస్తారన్నారు. ఫారం-8 ద్వారా ఓటరు కార్డులో తప్పొప్పులు సవరణలు, దివ్యాంగుల గుర్తింపు, మొబైలు నెంబర్ నమోదు, కొత్త ఓటర్ గుర్తింపు కార్డు పోలింగ్ కేంద్రం మార్పు చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా సమస్యలుంటే బూత్ లెవల్ అధికారికి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చివరి తేది 22- జనవరి-2024 వరకు ధరఖాస్తులు బూత్ లెవల్ అధికారికి, తహశీల్దార్ కార్యాలయంలో ,అదిలాబాద్ స్వీకరించబడునని సూచించారు, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి ప్రత్యేక ఓటర్ల నమోదు-2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్ ,జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి ఆంజనేయ స్వామి ఆలయం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహారాష్ట్రలోని చెప్రాడ వరకు ప్రారంభమైన 19వ మహా పాదయాత్ర శుక్రవారం ముగిసింది.పాదయాత్ర బెజ్జూర్ మండలంలోని కుకుడ,బారెగూడ,చింతల మానేపల్లి మండలంలోని రుద్రాపూర్,చింతలమానపల్లి మీదుగా కొనసాగింది.ఇట్టి మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు గురువారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఉదయం ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు,భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కార్తీక్ స్వామి సమాధి మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,పల్లకి సేవలో పాల్గొన్నారు.శుక్రవారం ఉదయం షణ్ముఖ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో నియోజకవర్గం మొత్తం ఉండాలని ఎంఎల్ఏ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్,రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగడపల్లి మహేష్,కంకాలమ్మ ఆలయ కమిటి సుల్వ కనకయ్య,పాదయాత్ర నిర్వాహక అధ్యక్షుడు కొండవీటి భాస్కర్ రాజ్,కనుకుట్ల శ్రీనివాస్,పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి


**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 22న అయోధ్యలో భవ్య శ్రీరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్టాపన సందర్భంగా ఆరోజున నేరడిగొండ గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ సర్పంచ్ పెంట వెంకట రమణ కోరారు. గ్రామంలో నిర్వహించు కార్యక్రమాలకు సంబంధించి శుక్రవారం పెద్ద హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ ఆలయ కమిటీ, విశ్వ హిందూ పరిషత్, హిందూ వాహిని, బజరంగ్ దళ్ అధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మందిరం వద్ద ఆ రోజున ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శ్రీ రామ అని 1100 దీపాలతో దీపోత్సవం,అన్నదాన కార్యక్రమం,చేపట్టాలన్నారు. అయోధ్య నుండి వచ్చిన రథయాత్ర వెంట శ్రీ రామ నామం పలుకుతూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రథయాత్ర నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,హిందూ సంస్థల నాయకులు గోవర్ధన్, నారాయణ స్వామి, శ్రీకర్,శ్రీనివాస్,బ్రహ్మయ్య, సతీష్, భూమన్న, ప్రదీప్, సుమన్, నర్సయ్య, రమణ, లక్ష్మణ్ , అనిల్,రాజశేఖర్, గంగాధర్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాముని ప్రతిష్ట రోజు ప్రశాంతంగా జరుపుకోవాలి.సిఐ చంద్రశేఖర్

**గుడిహత్నూర్: జనవరి 19 మేజర్ సూర్య న్యూస్**

అయోధ్య లో ఈనెల 22 న శ్రీరామ మందిరా విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆ గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఇచ్చోడ సిఐ చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం మండలంలోని పోలీస్ స్టేషన్లో మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత విద్వేషాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధతో కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. డీజే, ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఎవరైనా మత విద్వేషాలను




రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, ఏ.ఎస్ఐ బలరాం జాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు జాడి సుభాష్ మండలంలోని మత పెద్దలు పరమేశ్వర్ సిందే, ప్రస్తాపురే బాలాజీ తదితరులుపాల్గొన్నారు.

# ఒకే మందార చెట్టు కొమ్మకు అరుదైన దృశ్యం రెండు రంగుల మందార పూలు


**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



రామకృష్ణాపూర్ అశోక్ నగర్ ఏరియాలో నివాసం ఉంటున్న శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ షాపు యజమాని వేముల హరిప్రసాద్,స్వాతి దంపతుల వారి ఇంటి తోటలో వర్షాకాలంలో గంధం రంగు పువ్వులు పూసే మందార చెట్టు కొమ్మను నాటడం జరిగింది, ఎప్పుడు గంధం రంగు పువ్వులు పూసే ఈ చెట్టు సంక్రాంతి పండుగ రోజు రెండు రంగుల గంధం, ఎరుపు పువ్వులు పూయడం ఆశ్చర్యానికి గురి చేసింది, అరుదైన ఈ దృశ్యం మళ్లీ రెండోసారి శుక్రవారం కూడ రెండు రకాల రంగులతో పువ్వులు పూచి చూపర్లను ఆకర్షించింది.

## ఈనెల 22న మాంసం దుకాణాలు మూసి ఉంచాలి

**బెల్లంపల్లి టౌన్, జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మున్సిపాలిటీ వారి వారి హెచ్చరిక అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల 22న బెల్లంపల్లి పట్టణంలోని కోడి, గొర్రె, చేప, మేక మాంసపు దుకాణాలు మూసి ఉంచాలని మునిసిపల్ కమిషనర్ భుజంగరావు తెలిపారు. మాంసపు విక్రయదారులు అందరు దీనికి సహకరించాలని కోరారు. లేనిపక్షంలో మునిసిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ -2023 తవక్కల్ విద్యార్థినికి మొదటి బహుమతి



**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ -2023 లో రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో గల తవక్కల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న మోతే శ్రీ తీర్థ, జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం జరిగింది. 2023 సెప్టెంబర్ 17 న ఎమ్మెల్సీ సురభి వాణి దేవి చేతుల మీదుగా ప్రావీణ్య పురస్కార్ ను శ్రీ తీర్థ అందుకుంది. ప్రావీణ్య పురస్కార్ లో భాగంగా వచ్చిన 20 వేల రూపాయలను నగదు బహుమతి నీ తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ చేతులమీదుగా తవక్కల్ పాఠశాలలో శ్రీ తీర్థ కి అందజేసి వారి తల్లితండ్రులు మోతే రాజలింగు,రజిత ను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను పోటీ పరీక్షలకు ప్రోత్సహించాలని కోరారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు విద్యతో పాటు ప్రతిభగల విద్యార్థిని విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సుదర్శన నారసింహ సహిత విశ్వశాంతి శ్రీ రామాయణ మహాయాగంను జయప్రదం చేయండి

**మంచిర్యాల రూరల్ , జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని మంచిర్యాల లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మహా యాగం జరుపుతున్నట్లు సీనియర్ కౌన్సిలర్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాస గృహంలో మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ . ఈనెల 20న శనివారం రోజున స్థానిక విశ్వనాథ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై పురవీధుల గుండా సాగే శోభాయాత్ర యాగ స్థలమైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వరకు చేరుకుంటుందని తెలిపారు. యాగం తో పాటు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈనెల20, 21, 22 తేదీల్లో మూడు రోజులపాటు యాగ క్రతువు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు. మంచిర్యాల నియోజకవర్గంలో ప్రేమ్ సాగర్ రావు నాయకత్వం లో రామరాజ్యపాలన జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పట్టణానికి చెందిన కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**నిర్మల్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



మహిళ, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ 215 జయంతి వేడుకలను స్థానిక టీఎన్జీఓ భవనంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) ఫైజాన్ అహ్మద్ మరియు జిల్లా సంక్షేమ అధికారి %ా% రమేష్ గారు పాల్గొని లూయి బ్రెయిలీ 215 జన్మదినోత్సవ వేడుకలను నిర్వచించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అందులకు అందించిన సేవను కొనియాడడం జరిగింది ముఖ్యంగా అందుల కొరకు లిపిని కనుగొని అందులకు ఆదర్శంగా నిలవడం జరిగింది కావున ఆయన ఘనతను గుర్తించడానికి ఈరోజు బ్రెయిలీ 215 పుట్టినరోజు సందర్భంగా అంధులంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రతి ఒక్కరూ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని తెలపడం జరిగింది ముఖ్యంగా బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అందులో ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడ్డారు అనగా ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులలో స్థిరపడడం జరిగింది అలాగే జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బందితో పాటు అంధులంతా కలిసి ఆయన పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, నిర్మల్ జిల్లాలోని అందులు మహేష్, సుకుమార్, రవీందర్, శేఖర్ , జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది స్వాతి, మధుసూదన్ రెడ్డి, సగ్గం రాజు, ఫయాజ్ పాల్గొన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై ప్రజావాణిలో దరఖాస్తులు

## -సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ లోని ప్రజావాణిలో దరఖాస్తు చేయడానికి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను 2021 జూన్ లో విడుదల చేసిన, సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వాటిని గెజిట్ చేయకుండా కాంట్రాక్టు కార్మికుల పొట్టలు కొడుతున్నారు. కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయడం వలన ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేదు. అయినా కార్మికుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైన వెంటనే సానుకూలంగా స్పందించి జీవోలను గెజిట్ చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# పాక్‌పట్ల లో రాములవారి అక్షంతలు పంపిణీ

**సోన్, జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని పాక్ పట్ల గ్రామంలో శుక్రవారం రాముల వారి అక్షింతలను ఇంటిం టికి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మహిళా మణులు అధిక సంఖ్యలో మంగళ హారతులతో ఊరేగిం పులో పాల్గొని ఇంటింటికి ఆడ పడుచులు శ్రీరాము లవారి అక్షంతలు పంపిణీ చేశారు. రామభక్తులు హిందూబంధువులు ఇంటిఇంటికీ తిరిగి అక్షింతలు పంపిణీచేసారు. ఇందు కోసం ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాల వాహనం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆడపడుచులు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించలేదని దుకాణానికి తాళం

**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



పన్ను చెల్లించలేదని మున్సిపల్ అధికారులు శుక్రవారం ఓ దుకాణానికి తాళం వేశారు. నిర్మల్ పట్టణంలోని ఈద్గాంలో ప్రాంతంలో గల పి రాములు అనే వ్యక్తి గత 4 సంవత్సరాలుగా రూ 1, 26, 000 బకాయిలు ఉన్నాయి. వాటిని చెల్లించకపోవడంతో దుకాణానికి తాళం వేసినట్లు అధికారులు తెలిపారు. పెండింగ్లో ఉన్న బకాయిలను దుకాణదారులు సత్వరమే చెల్లించాలని కోరారు.

# పోషక సమావేశం నిర్వహించాలి: డీఈఓ

**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల యాజమాన్య పాఠశాలలో పోషకుల సమావేశం నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్ష తెలంగాణ వారి ఉత్తర్వుల మేరకు జనవరి నెలకు సంబంధించిన తల్లిదండ్రుల సమావేశాలను మూడో శనివారం నిర్వహించాలని సూచించారు.

# రేపటి నుంచి ఓటర్ జాబితా సవరణలకు ప్రత్యేక శిబిరం

**బెల్లంపల్లి జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:**



భారత ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో సవరణలు, ఓటర్ గా నమోదు చేసుకోవడానికి రెండు రోజుల పాటు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బిట్ల సుధాకర్ శుక్రవారం తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఈనెల 20, 21 తేదీలలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు కార్యక్రమంలో తమ ఓటు నమోదు చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సీఎండికి వినతిపత్రం అందజేత

**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించాలని నూతన సి అండ్ ఎండి బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులతో కలసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అలాగే నూతన సిఎండి కి కార్మికులందరూ గులాబి పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... కోల్ ఇండియాలో జె బి సి సి ఐలో చేసిన అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని, లేదా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని అలాగే 2022 సెప్టెంబర్ లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా చేసిన అగ్రిమెంట్లోని మిగిలిన అంశాలు బోనస్ 20శాతం చెల్లించడం, నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు, బోనస్ చెల్లించడం. చట్ట ప్రకారంగా రావాల్సిన పండగ, అర్జిత సెలవులు ఇప్పించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది.



సానుకూలంగా స్పందించిన సీ అండ్ ఎండి బలరాం నాయక్ వెంటనే 30 లక్షల ఇన్సూరెన్స్ కు సంబంధించి అలాగే ఈఎస్ఐ కుటుంబ సభ్యుల వైద్యానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే కార్మికులకు అందే విధంగా చేస్తామని, మిగతా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కార్మికుల సమక్షంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సరీ, ఎస్టై అండ్ పిసి, బెల్ట్ క్లీనింగ్, సెల్ పికింగ్, రోడ్డు క్లీనింగ్, హౌస్ కీపింగ్, సివిక్ ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నస్పూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ సెక్రెటరీ బానోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర-2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్కే-7 గ్రూప్ ఏజెంటు మాలోత్ రాముడు, గని మేనేజర్ సాయి ప్రసాద్, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, వెల్ఫేర్ ఆఫీసర్ శాంతన్, ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రటరీ బి ప్రతాప్, మాజీ పిట్ సెక్రెటరీ మెండే వెంకటి, అండర్ మేనేజర్లు రాము, బాలకృష్ణ, రవితేజ, మైనింగ్ సర్దార్ చంద్రశేఖర్, బానోతు రంజిత్, కారందస్, వివిధ యూనియన్ల ప్రతినిధులు టీబీజీకేఎస్ నాయకులు తొంగల రమేష్ శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు ప్రకాష్, సీఐటీయూ నాయకులు శ్రీధర్, గిరిజన నాయకులు రాథోడ్ ఈశ్వర్, ఇస్లాత్ సురేష్, హరిలాల్, వినోద్ రామ్మోహన్, రాంబాబు, తిరుపతి పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జనవరి సూర్య మేజర్ న్యూస్:**

రేంజ్ పరిదిలోని చిర్రకుంట సెక్షన్ లో శుక్రవారం ఉదయం అటవీ అధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలంలోని భవానినగర్ నుండి వస్తున్న టాటా ఇండికా విస్టా కారు నెంబర్ (టీఎస్08 యుబి3974) వాహనంలో అక్రమంగా కలప తరలిస్తుండగా సెక్షన్ అధికారి సాయి చరణ్ తన బృందంతో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ సుమారు 50వేలు రూపాయలు ఉంటుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో బీటు అధికారులు ఎం.శ్రీనివాస్, రాజేష్, డి .శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**గుడిహత్నూర్: జనవరి 19 మేజర్ సూర్య న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్యామ్ సుందర్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని ధరమగుడా గ్రామంలో నిర్వహించిన ప్రధాన మంత్రి జన్ దన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి శ్యాంసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అన్నపూర్ణ రవీందర్ వైద్య సిబ్బంది జీపీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 21న కళాకారుడు డప్పు సమ్మయ్య సంతాప సభ

**శ్రీరాంపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



కళాకారుడు డబ్బు సమ్మయ్య అలియాస్ శ్రీరాముల సమ్మయ్య ఇటీవల ప్రమాదంలో మరణించిన విషయం విధితమే, డప్పు సమ్మయ్యకి స్వరమాధురి కళానిలయం మంచిర్యాల జిల్లా కళాకారులు సంతాప సభను ఈనెల 21 న ఆదివారం సాయంత్రం 4 గంటలకు సింగరేణి సేవా భవన్ శిశు మందిర్ స్కూల్ నస్పూర్ కాలనీలో ఏర్పాటు చేస్తున్నామని కౌన్సిలర్ రేగుంటచంద్రశేఖర్ తెలియజేశారు. శుక్రవారం శుక్రవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డప్పు సమ్మయ్య తండ్రి సింగరేణి కార్మికుడు కాగా తాను చిన్నప్పటి నుండి సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొంటూ ముందుండేవాడని తెలిపారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ వ్యతిరేకంగా అనేక పోరాటాలు, తెలంగాణ ఉద్యమం జేఏసీలో తాను పాల్గొన్నారని తెలిపారు. సింగరేణి సాంస్కృతిక నాయ నిర్ణీతగా, నిస్వార్థంగా ఉండి సేవలందించాడని తెలిపారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కాసిం, అంతడుపుల నాగరాజు ధూంధాం వ్యవస్థాపక అధ్యక్షులు, మిట్టపల్లి సురేందర్ సినీ గేయ రచయిత హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల లక్ష్మణ్, ఎల్తూరి పోశం, గడ్డం రమేష్, నల్లారి సత్యం, కొప్పర్తి రవీందర్, రాగం సతీష్, సదానందం పాల్గొన్నారు.




## శ్రీరాంపూర్ ఓసీపీ గనిని సందర్శించిన డైరెక్టర్ పీపీ

**నస్పూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ ఉపరితల గనిని డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ జీఎం బి.సంజీవరెడ్డిలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గౌరవ్ కాంట్రాక్ట్ కంపెనీ పని ప్రదేశాలతో పాటు జివిఆర్ ఆఫ్ లోడింగ్ ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సీఆర్ఆర్ కాంట్రాక్ట్ ప్రతినిధులతో మాట్లాడి నిర్దేశిత ఓబీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం శ్రీరాంపూర్ ఉపరితల గని సాధించవలసిన 35 లక్షల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. 162 హెక్టార్ల అటవీ భూమి బదలాయింపు చర్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, గని మేనేజర్ సుధీర్ ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నాం

## అంతర్గత ఉద్యోగులకు పరీక్షలు

**శ్రీరాంపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ కేటగిరీలలో టెండల్ టెండల్ సూపర్వైజర్ బిట్ షర్పనర్ కార్పెంటర్ డెసిగ్నేషన్లో లలో అంతర్గత ఖాళీల భర్తీకి అర్హత కలిగిన ఉద్యోగులకు ఏరియా వర్క్ షాప్, శ్రీరాంపూర్ నందు ఈనెల జనవరి 22న ఉదయం 10 గంటల నుండి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడునని డీజీఎం పర్సనల్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా హెడ్ చైజ్ మెన్, అసిస్టెంట్ చైజ్ మెన్, డంప్ మెన్, ట్రిప్స్ ప్రాక్టికల్ మరియు వ్రాత పరీక్షలు వృత్తి శిక్షణా కేంద్రము నందు ఈనెల జనవరి 24 న ఉదయం 10:00 నుండి నిర్వహించబడునని అన్నారు. సర్వే మజ్దూర్ రాత పరీక్ష సింగరేణి ఉన్నత పాఠశాలలో ఈనెల జనవరి 28 న ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడును, అలాగే శ్రీరాంపూర్ ఉపరితల గనిలో జనరల్ మజ్దూర్ హేమౌ మౌఖిక పరీక్ష, ఈపి గ్రీజర్ హెల్పర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల జనవరి 31 న ఉదయం 10 గంటలకు నిర్వహించబడును అర్హత కలిగిన ఉద్యోగులకు ఇప్పటికే హాల్ టికెట్లు జారీ చేయడమైనదని అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి హాజరు కాగలరని తెలిపారు.

## ఈ నెల 25న 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ : ఈ నెల 25వ తేదీన 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవంలో "ఓటు లాంటిది ఇంకొకటి లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఆడియో, వీడియో సందేశాల ద్వారా రాబోవు ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు వారి కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేసి సంబంధిత సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారిని సన్మానించి, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పష్టమైన ఫోటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా వీక్షించండి -అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు మంతెన ప్రవీణ్ కుమార్



భైంసా,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ : ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా భైంసా పట్టణ ప్రజలందరూ కూడా ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమయ్యే శ్రీ రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా వీక్షించాలని అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు మంతెన ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఆరోజున ప్రతి ఒక్కరూ తమ ఇంటిని రంగు రంగుల ముగ్గులతో,పండగ వాతావరణం వలె తయారు చేసుకోవాలని సూచించారు.

### నేడు భైంసాలో చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు

భైంసా,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్

నేడు భైంసా పట్టణంలో హైదరాబాద్ చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బాల్య వివాహం-బ్రతుకు అంధకారం"అనే అంశంపై వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ భైంసా డివిజన్ కన్వీనర్ జాదవ్ పుండలిక్ రావ్ పాటిల్ తెలిపారు.ఈ పోటీలకు ఇంటర్మీడియట్ చదువుచున్న బాల,బాలికలు అర్హులని ఆయన తెలిపారు.ప్రతి విభాగంలో విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు. అదేవిధంగా ఆసక్తిగలవారు నేడు మధ్యాహ్నం 2గంటలకు గోకుల్ నగర్ లోని గురుకృపా ఒకేషనల్ కళాశాలకు రావాలని ఆయన తెలిపారు.ఇతర వివరాలకు 9441333315 నంబర్ కు సంప్రదించాలని ఆయన సూచించారు.



## రోడ్డు భద్రతా నియమాల పాటింపుతో సురక్షిత ప్రయాణం...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ : వాహనదారులు, పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా సురక్షితమైన ప్రయాణం చేసి గమ్యస్థానానికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన




సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 బ్యానర్లు, గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. మోటారు వాహన చట్టం 1988, సెక్షన్ 129 ప్రకారం ప్రతి ఒక ద్విచక్ర వాహనదారుడు, అతని వెనుక కూర్చున్న వారు విధిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం రూపొందించబడిన హెల్మెట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగిందని, మోటార్ వాహన చట్టం రూలు 138 (వ) ప్రకారం డీలర్ ద్విచక్ర వాహనం విక్రయించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ తోపాటు అమ్మవలసి ఉంటుందని తెలిపారు. కారు నడిపే వారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు. వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని, కాపలా లేని రైల్వే క్రాసింగ్ వద్ద జాగ్రత్త పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్త వహించాలని, వాహనాన్ని ఎడమ వైపు, కుడి వైపు వెళ్ళేప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వాలని తెలిపారు. విద్యాసంస్థల వాహనాలు విద్యార్థుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విద్యా సంస్థలు తమ వాహనాలను ప్రభుత్వ ఉత్తర్వు 35 ప్రకారం ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు పున:రుద్ధరించుకోవాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందకుండా వాహనాలను నడుపుతున్న విద్యాసంస్థల గుర్తింపు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని మంచిర్యాల్‌లో మహాయాగం

మంచిర్యాల టౌన్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్: జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని మంచిర్యాల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మహాయాగం జరుపుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 20వ తేదీన స్థానిక విశ్వనాథ ఆలయం నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని, పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్ర కొనసాగుతూ యాగ స్థలం



అయిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానానికి చేరుతుందని తెలిపారు. శ్రీరాముల వారి కళ్యాణం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాముల వారి ఆశీస్సులు పొందాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ యాగం తేదీ 20, 21, 22 మూడు రోజులు జరుగుతాయని వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు ఉప్పలయ్య, పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం, 20 జనవరి 2024

## ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు
## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు,సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం–2024ను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 సం.లు వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ఈ నెల 24 న బాలిక దినోత్సవం

**ఆదిలాబాద్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్,**

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చిత్ర లేఖన, క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కె.మిల్కా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24 న నిర్వహించనున్న బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలలో శనివారం నుండి ఈ నెల 24 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు.సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు,ఆరోగ్యం,విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తూ చిత్ర లేఖన,క్రీడా పోటీలు నిర్వహించడం జరగుతుందని ఆమే ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 20, 21 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డే
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

సెకండ్ సమ్మరీ రివిజన్లో భాగంగా తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటరు జాబితా సవరణ , కొత్త ఓటర్ నమోదు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, కొత్త ఓటర్ కార్డులను ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు అంతేకాకుండా జనవరి 20 21 తేదీలలో ఓటరు నమోదు ఓటరు జాబితాలోని తప్పుల సవరణకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించబడుతున్నాయని , దీనికి సంబంధించి బిఎల్ఓ నుండి ప్రతి ఒక్క అధికారి అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జనవరి 20 ,21 తేదీలలో నిర్వహించబడే స్పెషల్ క్యాంపెయిన్ డే లో ప్రతి బిఎల్ఓ పోలింగ్ బూత్ లలో అందుబాటులో ఉండాలని అంతేకాకుండా ఇ ఆర్ ఓ లు, ఏ ఇ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రతి ఏ ఈ ఆర్ వో కనీసం 10 నుండి 15 పోలింగ్ బూతులు సందర్శించాలని దరఖాస్తులలో ఏవైనా తప్పులు దొర్లితే వెంటనే సరి చూడాలని, బిఎల్ఓ లకి సూపర్వైజర్లకి సూచించాలన్నారు. ప్రతి పోలింగ్ బూతు లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బిఎల్ఓ లు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ నమోదు ఓటరు జాబితాలో తప్పుల సవరణ కోసం వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని పేర్కొన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఓటర్ జాబితాలో తప్పులు దొర్లిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో. అదనపు కలెక్టర్ లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు, తదితరులు పాల్గొన్నారు.




## అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు
## -ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

విరామం లేకుండా 24 గంటలు విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రాజెక్ట్స్ & ఆపరేషన్ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఫైనాన్స్



డైరెక్టర్ తిరుపతిరెడ్డి లతో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్ల విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మ & మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సబ్ స్టేషన్లు, ఫీడర్ ఛానల్ లను డి. ఈ., ఏ. ఈ. లు తరచూ పర్యవేక్షించాలని, సబ్ స్టేషన్లలో గల లాగ్ పుస్తకాలలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో నష్టాలు కలుగకుండా, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వ్యవసాయం, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, 100 శాతం విద్యుత్ బిల్లులను వసూలు చేయాలని, ఇందు కొరకు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ. వాసుదేవ్, డి.ఈ.లు, ఎ.డి.ఈ.లు, ఎ.ఈ.లు, ఇతర విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం (జనవరి 25)పురస్కరించుకొని వివిధ శాఖల అధికారులతో సమావేశం- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నిర్మల్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం ఈ నెల 25 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతిజ్ఞ , ఆ రోజున ఓటరు కార్డుల పంపిణీ చేయాలని, స్కూల్స్, కాలేజీ లలో వ్యాసరచన పోటీలు, నిర్వహించి



విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేయాలన్నారు. ముఖ్యం గా యువత, సీనియర్ సిటిజన్స్ లకు ఓటరు దినోత్సవం ఆవశ్యకత తెలియజేయాలన్నారు. అన్నీ మండల అధికారులు, జిల్లా అధికారులు, బ్యాంకింగ్ అధికారులు, ఇతర వివిధ శాఖలు జాతీయ ఓటరు దినోత్సవం లో పాల్గొనాలని అన్నారు. ఓటరు నమోదు శని, ఆదివారాల్లో రెండు రోజులు స్పెషల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. కోరారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్స్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి19,సూర్య మేజర్ న్యూస్**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం అదనపు ఎన్నికల అధికారులతో కలిసి




హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకొని 18 సం?ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, మరణించిన వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయాలని, పేరు, చిరునామా మార్పులు, సవరణలను పూర్తి స్థాయిలో సవరించేలా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 6న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై 22వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఫిబ్రవరి 2వ తేదీలోగా అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి 8వ తేదీన తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు అయిన వారితో పాటు వివిధ వయస్సుల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని, పోలింగ్ కేంద్రంలో నిబంధనల ప్రకారం ఎక్కువ ఓటర్లు ఉ ండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల వారిగా జాబితా, చిరునామాను, పోలింగ్ కేంద్రాలను జి.ఐ.ఎస్. ద్వారా గుర్తించి ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వారిగా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫొటో ఓటరు జాబితా కార్యక్రమం అధికారుల సమన్వయంతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు 6, 7, 8 ఫారముల ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు జాబితాలో నమోదు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. 18 సం॥ల వయస్సు నిండిన దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లలు తమ వివరాలు నమోదు చేసుకునే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 20, 21 తేదీలలో నూతన ఓటరు నమోదు కొరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చనిపోయిన వారి వివరాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల ముగింపు

- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ ఐనాల సైదులు.
- స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల ముగింపు.
- ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ సైదులు.

**బెల్లంపల్లి,జనవరి19,సూర్య మేజర్ న్యూస్**

నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నాలుగు జిల్లాలలో వారం రోజులపాటుగా జరుగుతున్న స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల ముగింపు శుక్రవారం బెల్లంపల్లిలో ఘనంగా జరిగింది.యువశక్తిని మేల్కొల్పడంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నెహ్రూ యువ కేంద్రం విశిష్టమైన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ గణనీయమైన పాత్రను పోషిస్తుందని బెల్లంపల్లి సి ఓ ఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు అన్నారు. శుక్రవారం నెహ్రూ యువకేంద్రం, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నీ పురస్కరించుకొని వారం రోజుల




పాటుగా నిర్వహిస్తున్న ముగింపు ఉత్సవాలను బెల్లంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సి ఓ ఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు మాట్లాడుతూ భారతదేశంలో ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి గొప్ప వనరులుగా ఉన్నాయన్నారు. సరైన మార్గంలో యువశక్తిని ఉ వ యో గిం చు కుం టే భారతదేశం తప్పకుండా భవిష్యత్తులో సర్వోన్నతమైన స్థానం పొందుతుందన్నారు. నేటి యువతను మత్తు పదార్థాలు ముంచెత్తుతున్నాయని వాటికి దూరంగా దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిదాయకమైన జీవితాలను యువతకు దగ్గర చేయాలన్నారు.స్వామి వివేకానంద జయంతి జూన్ 12 నుండి వారం రోజులపాటు ఆదిలాబాద్, మంచిర్యాల ,కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతకు చైతన్యం కలిగించే స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశానికి ఉపయోగపడేలా యువశక్తిని మేల్కొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. యువతలో నిర్వీర్యం అవుతున్న శక్తిని సానబట్టి సరైన మార్గంలో నడిపించగలిగితే తిరుగులేని శక్తిగా భారతదేశం ఎదుగుతుందన్నారు. భారతదేశానికి మానవ వనరులు ఇతర దేశాలతో పోల్చుకుంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. వారికి సరైన ఉపాధి కల్పించి మార్గ నిర్దేశం చేయగలిగే నాయకులు ప్రతి ఊరు నుండి తయారు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ కళాశాల కాసిపేట ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం బుద్ధుడు,స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ వంటి ఉత్తమమైన శాంతి దూతలను అందించిన దేశంగా కొనియాడారు. మరో అతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సందారాజా స్వరూప మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ వారిలో నిగూఢమైన శక్తిని బయటకు తీసే మరిన్ని చైతన్య పూరిత కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువతలో అపారమైన శక్తి ఉన్నదని దానిని మెరుగులు దిద్ది సరైన విధంగా దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా తయారు చేయగల నాయకులను నెహ్రూ యువ కేంద్రం పలు కార్యక్రమాల ద్వారా తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కోట రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద లోని ఆధ్యాత్మిక, శాంతియుత ,స్వయం సంసిద్ధత లను పునికిపుచ్చుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక, సామాజిక, ఆధ్యాత్మిక , దేశభక్తి పూరిత కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరిగితే భారతీయులందరూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని అభిలాషించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ సుషీల్ భాదే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న పలువురి నీ ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొండ గొర్ల రాజ్ కుమార్, షిండే దత్త ప్రసాద్, అనుముల అనిరుద్, ప్రమోద్ కుమార్ , ఎన్.వై.కె. సిబ్బంది సురేష్, మజీద్, కె.రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

